# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

www.vasthavatelangana.com    ఎడిటర్ : చింతలరమకృష్ణ    సంపుటి : 11  సంచిక : 415    బుధవారం, జూలై 17, 2024,    పేజీలు - 8   వెల : 3/-





# ప్రజలతో మమేకం కండి మానవీయ కోణంలో చర్య తీసుకోండి

## కలెక్టర్ల సదస్సులో సిఎం రేంవత్ సూచన



**హైదరాబాద్,జూలై16:** ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. .. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్క డికి వచ్చినవారు ఉన్నారు కనుక ప్రజల మన సెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లా డుతూ... ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణ ంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశిం చారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చున్నారు. జిల్లా కలెక్ట ర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహి ంచిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదా రులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం – కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం – సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు – ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా మీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోం దన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

అంగన్‌వాడీలకు పదవీవిరమణ ప్రయోజనం

### టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు

# రూ.లక్ష మంత్రి సీతక్క ప్రకటన

**హైదరాబాద్,జూలై16:** తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ.



లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు రహమత్ నగర్‌లో జరిగిన అమ్మమాట – అంగన్ వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. జీవో 10 రద్దు చేయాలని,తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లు, గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జూలై 15న సీఐటీయూ ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ఎమ్మెల్యేల ముట్టడికి యత్నించారు అంగన్ వాడీలు.

# ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

### ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

**శ్రీనగర్,జూలై16 :** జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవా దులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్లు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు,



కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు.

# జైలులో కవితకు అస్వస్థత

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింప



**న్యూఢిల్లీ,జూలై15:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆస్పత్రి సూపరిడెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు తెలిసింది.

# నేడు తొలి ఏకాదశి

## ఉపవాస దీక్షకు మంచిది

**యాదగిరిగుట్ట,జూలై16:** తొలి ఏకాదశి పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. ఈరోజు స్వామి వారిని పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని పురాణోక్తి. ముఖ్య ంగా ఈ ఏకాదశిని దేవశయని ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఆషాఢ మాసంలోని శుక్ల పక్షంలోని 11వ రోజున తొలి ఏకాదశిని జరుపుకుంటారు. ఈరోజు విష్ణువును పూజించడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ గ్రంథాల ప్రకారం విష్ణుమూర్తి క్షీర సాగరంలో విశ్రాంతి తీసుకోవడానికి వెళ్లే నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు చేయరు.దృక్ పంచాంగం ప్రకారం దేవశయని ఏకాదశి వ్రతాన్ని ఈ ఏడాది జులై 17 బుధవారం రోజు ఆచరిస్తారు. దేవశయని ఏకాదశి రోజున మనం కొన్ని పనులు చేయకూడదని అంటారు. ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటించాలి. విష్ణువుకు ప్రార్థనలు చేయాలి. ఇలా చేయడం వల్ల మీకు విష్ణుమూర్తి అనుగ్రహమే కాకుండా లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుంది.



విష్ణుమూర్తికి ఇష్టమైన వాటిల్లో తులసీ ఆకులు ఒకటి. తులసీ దళం సమర్పించకుండా విష్ణు పూజ అసంపూర్ణం అని నమ్ముతారు. కాబట్టి శ్రీమహా విష్ణు దర్శనానికి వెళ్లినా, పూజ చేసిన కచ్చితంగా తులసీ ఆకులు వాడాల్సిందే. తొలి ఏకాదశి రోజు ఆహారం అస్సలే తీసుకోవద్దు. అంటే బియ్యంతో తయారు చేసిన ఎలాంటి పదార్థాన్ని తినకూడదని పండితులు చెబుతున్నారు. ఉపవాసం ఉండలేని వారు పాలు, పండ్లు తీసుకోవచ్చని పురాణాలు చెబు తునాన్నయి. మాంసం, ఉల్లి, వెల్లుల్లి వంటి వాటిని ముట్టుకోకూడదు. ఎందుకంటే ఈ విషయాలు మనసులో ప్రతికూల ఆలోచనలకు దారి తీస్తాయి. తొలి ఏకాదశి రోజు ఉపవాసం ఉన్నా లేకున్నా, పూజ చేసినా చేయక పోయినా... దానం మాత్రం చేయాల్సిందే. బియ్యం, బట్టలు, డబ్బులు, నీళ్లు ఇలా ఏదైనా దానం చేయవచ్చు. ఎందుకంటే దేవశయని ఏకాదశి రోజున ఇలాంటి పనులు చేస్తే గొప్ప పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారు. తొలి ఏకాదశి వ్రతం రోజున ఓ వ్యక్తి బ్రహ్మచర్యం పాటించాలి. భక్తులు తమ శరీరం, మనస్సుపై నియంత్రణ ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈరోజును మీరు విష్ణు మంత్రాలను పఠిస్తూ.. రోజంతా గడవడం వల్ల చాలా మంచి జరుగుతుంది. తొలి ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటిస్తున్నందున అన్నం తినకూడదు. అంటే ఉపవాసం ఉండాలని అర్థం.

పండ్లు, ఫలాలు, తాగితే ఏం కాదు. కాబట్టి ఆహారానికి మాత్రమే దూరంగా ఉంటే మంచిది. ఏకాదశి రోజున విష్ణు మంత్రాలను పఠించడానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మనం పఠించే విష్ణు మంత్రం మీకు ఏకాదశి ఫలాలను అనుగ్రహి స్తుంది.

అన్నదాతలకు అండగా రైతు రుణమాఫీ పథకం

# సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

### విధివిధానాలపై విపక్షాల అభ్యంతరం

**హైదరాబాద్,జూలై16 :** అన్నదాతలకు అండగా నిలిచేది రైతు రుణమాఫీ పథకం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.ఈ మేరకు రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేం ఉంటుందన్నారు. ఎంతకష్టమైనా.. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి పంద్రాగస్టులోపు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల రైతు రుణ మాఫీపై జూలై 15న తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని రాష్ట్ర? సర్కారు నిర్ణయించింది. అర్హుల గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని క్లారిటీ ఇచ్చింది. ఆగస్టు 15లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇందుకు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను అధికారికంగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల దాకా క్రాప్‌లోన్లు మాఫీ చేస్తారు. ముందుగా చెప్పినట్టు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య రైతులు తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. తాజా మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో ఉన్న రైతుల్లో అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తారు. ముందుగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు గైడ్‌లైన్స్ చేరవేసి, ఆ ప్రకారం అర్హుల జాబితాలు



సేకరిస్తారు. రూ.2 లక్షలకు మించి క్రాప్‌లోన్లు (అసలు, వడ్డీతో కలిపి) ఉన్న కుటుంబాలు ముందుగా బ్యాంకులకు బ్యాలెన్స్ అమౌంట్ కట్టాలి. ఆ తర్వాత మిగిలిన రూ.2 లక్షలను సర్కారు చెల్లిస్తుంది. అయితే తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది.

## హైదరాబాద్‌కు

# భారీ వర్ష సూచన

### అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జూలై16:** హైదరాబాద్‌లో భారీ వర్ష సూచనలపై ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు ఉన్నాయని



వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిం ది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్ఎఫ్ , ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉం డాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచిం చారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాణ నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పొన్నం సూచించారు. తం వర్షం కారణంగా ఇబ్బంది పడిన ప్రాంతాల్లోని ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని పొన్నం తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

### స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం



**హైదరాబాద్,జూలై16:** పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాల్గి÷ చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ.. బయట ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు.

# ప్రశాంతంగా పండుగ.ఉత్సవాలు జరుపుకోవాలి: డీఎస్పీ వెంకట్ రెడ్డి

**రెచ్చగొట్టే.విద్వేషకర,తప్పుడు పోస్టులు పెట్టే వారిపై నిఘా ఏర్పాటు**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మొహర్రం సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ పోలీసులు ఇప్పటికే మొహర్రం. తొలి ఏకాదశి పండుగల సందర్భంగా నిర్వాహకుల, కమిటీలతో శాంతి, మతసామరస్యం కోసం సమావేశాలను నిర్వహించారు. మొహర్రం నిర్వాహకులు, పీసు కమిటీలకు పోలీస్ వారి సూచనలను ఆదేశాలను తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా తూప్రాన్ డి.ఎస్.పి వెంకటరెడ్డి తెలిపారు. మొహర్రం ఉత్సవాల సందర్భంగా తూప్రాన్ డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ వెంకట్ రెడ్డి సూచించారు. వేడుకలు ప్రశాంత వాతారణంలో ముగిసేందుకు సిబ్బంది కృషి చేయాలని ఇందుకు మొహర్రం నిర్వాహకులు, కమిటీ సబ్యులు కూడా సహకరించాలని అన్నారు. సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఎవరికీ కేటాయించిన స్థానాలలో వారి విధులను నిర్వర్తించాలని, ఉన్నతాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. బందోబస్తు సమయంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సెక్టార్ వైజ్‌గా తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలన్నారు. పీర్ల ఊరేగింపు సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఊరేగింపు జరుగుతున్న సందర్భంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలన్నారు. అలాగే ముందుగా నిర్ణయించిన సమయ షెడ్యూల్‌ను ప్రకారం మొహర్రం ఉత్సవాలను నిర్వహించాలని . ఎవరైనా ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా రెచ్చగొట్టే తప్పుడు పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ లకు తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అన్నింటికంటే మించి ఊరేగింపును బయటకు తీసుకురావడానికి పోలీసుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని డి.ఎస్.పి. సోమ వెంకట్ రెడ్డి అన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం.**
బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అన్నదాత వెయిట్ వేయాలని కోరుతూ మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లతో కలిసి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, హైదరాబాదులోని స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు మంగళవారం కలిసి వినతి పత్రం సమర్పించారు నియోజకవర్గాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కలిసిన వారిలో ఎమ్మెల్యేలు మాణిక్ రావు సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# బడి వేళల్లో ఫేర్వెల్ పార్టీలు చేపట్టరాదు డీఈవో



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనివేళల్లో ఇలాంటి ఫేర్వెల్ పార్టీలు చేపట్ట రాదని జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్ఎం లకు సూచిస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 12న పటాన్చెరువు మండలం రామేశ్వర్ బండ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించగా, బడి వేలలో అక్కడ ఫేర్వెల్ పార్టీ జరగడాన్ని మిక్సి ంగ్ చేయాలని తెలిపారు. అయితే బడి వీరల తర్వా త కార్యక్రమాలు ఫేర్వెల్ పార్టీలు జరుపు కోవచ్చని ఆయన తెలిపారు. బడి వేళలో సొంత పనులకు ఏయి చేయరాదని ఆయన సూచించారు.

# రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలి



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు బిజెపి శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు మీడియా సమావేశం నిర్వహించి అందులో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రెండు లక్షల రుణమాఫీ రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. రైతుల రుణమాఫీ కి సంబంధించి విధి విధానాలు జీవ విడుదలపై ఆయన నేడు ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేసినామని ఆదేశించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.

# బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రోటోకాల్ పాటించారా




**సంగారెడ్డి**
**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.**
టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా ప్రోటోకాల్ పాటించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వీరిద్దరూ ఫోటో కాల్ గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని తెలిపారు, గత ఎన్నికల్లో గెలిచిన తనను పక్కనపెట్టి ఓడిపోయిన శంకుస్థాపనలు హరీష్ రావు చేయించలేదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఉన్నప్పుడు కాంగ్రెస్ వాళ్లను టిఆర్ఎస్ లో చేర్చుకోవడం లేదా అని వ్యాఖ్యలు చేశారు పార్టీ ఫిరాయింపులు కామన్ అన్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉన్నవాళ్లు మల్లో కాంగ్రెస్లకు వస్తున్నారని చెప్పుకొచ్చారు తన దృష్టిలో పార్టీ త్రాయింపులు సీరియస్ మేటర్ కాదని అన్నారు ప్రజలు కూడా గ్రైంపులను పట్టించుకోవడం లేదన్నారు.

# శంబీపూర్ రాజును కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శంబీపూర్ లోని తన క్యాంప్ ఆఫీస్ లో మేడ్చల్ నాయకులు శంబీపూర్ రాజును కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్బంగా మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా తో పాటు మేడ్చల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల గురించి మేడ్చల్ నాయకులను శంబీపూర్ రాజు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని స్వార్ధపరులు ఎవరు వీడినా నిజమైన నాయకులు మాత్రం బిఆర్ఎస్ ను వీడరని చెప్పారన్నారు. పార్టీని ఎ?రు వీడినా నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసేలా చేయాలని సూచించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మున్ముందు మంచిరోజులు వస్తాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలి



**పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని గ్రామంలో బి.జె.పి .గ్రామ అధ్యక్షుడు బేగరి శేఖర్ మీడియా సమావేశంనిర్వహించారు .అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన అన్నారు. రైతుల రుణమాఫీ కి సంబంధించి విధివిధానాలు జీవో విడుదలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గమైన చర్యని ఆయన ఎద్దేవ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు చాకలి జగన్, చర్ల విష్ణువర్ధన్ రెడ్డి,గౌండ్ల సంగమేశ్వర్,గౌడ్,గొల్ల శ్రీకాంత్. చాకలి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ పరిధిలోనీ టోల్ ప్లాజా వద్ద ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులు డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి సూచించారు. మంగళవారం ప్రభుత్వ విద్యాసంస్థనీ తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో డ్రగ్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించారు . ఉపాధ్యాయ బృందానికి ఇరువురికి వేరువేరుగా సమావేశపరిచి అవగాహన కల్పించారు. డ్రస్సు గంజాయి వంటి మత్తు పదార్థాలపై యువత వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కౌన్సిలింగ్ ద్వారా యువత రక్షకు అలవాటు పడకుండా. దానిని విలువరించడం ఎలాగో తగిన సూచనలు మెలకువలను వారికి వివరించారు. స్కూల్ కాలేజీలో విద్యార్థి విద్యార్థులు . డ్రగ్స్ బారిన పడకుండా వారి జీవితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలు ఉపాధ్యాయుల బృందం నుంచి మంచి రెస్పాన్స్ రావడం పై ఆర్డీవో హర్షం చేశారు. గత ఆరు నెలల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శన అనంతరం పాఠశాలలో జీఎస్టీ. ఐటీసీ. సి ఎస్ ఆర్. సంస్థల సహకారంతో స్కూల్ కి పెయింటింగ్. డోర్ లు. వంటి స్కూల్ హాస్టల్ అవసరమైన సదుపాయాలు కల్పించారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. హాస్టల్ కి అవసరమైన మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆర్డిఓ జా చంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళి . ఉపాధ్యాయుల బృందం. విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్యను అందించాలి: ఆర్డీవో జయ చంద్ర రెడ్డి



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణ పరిధిలో ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల భోజనాశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి . పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న అవసరాలను భోజన వంటశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని అప్పుడే విద్యార్థులు పౌష్టికంగా చురుగ్గా తయారైయా విద్యను అభ్యసిస్తారని వారు ఉపాధ్యాయుల బృందానికి సూచించారు

# రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యులు వి.ప్రవీణ్ రెడ్డి

**– వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కుటుంబానికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు. సిద్దిపేట జిల్లా పల్లంపట్ల గ్రామానికి చెందిన మస్త్యాల రవి (35), అతని భార్యకు ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యువజన నాయకుడు, సోనూసూద్ చారిటీ సభ్యులు వి.ప్రవీణ్ రెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అయిదు వేల రూపాయల(5,000/-) ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వ్యక్తులను గుర్తుపట్టలేని రవి భార్య త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరారు. పేద కుటుంబాల కష్టాల్లో చారిటీ సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. కాగా కష్టకాలంలో తోడుగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యుడు ప్రవీణ్ రెడ్డికి బాధిత కుటుంబ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం గుడి నిర్మించాలని వినతిపత్రం




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం లో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి స్థలం కేటాయించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు తాసిల్దార్ కార్యాలయంలోట డిప్యూటీ తాసిల్దార్ వీరేశంకు వినతిపత్రం అందజేశారు సదాశివపేట పట్టణంలో సిద్ధాపూర్ కాలనీలో వేప చెట్టు కింద పోచమ్మ మందిరం సంబంధించిన చిన్న గుడి లాంటిది కలదు మందిరాన్ని రాత్రి స్థానిక మున్సిపాలిటీ అలాగే పోలీసులు అక్రమంగా గుడిని తొలగించారు అలాగే ప్రభుత్వ పరంగా గుడి నిర్వహించాలని కోరారు

# కోనో కార్పస్ మొక్కలను తొలగించాలి

**ప్రజల ప్రాణాలను పర్యావరణాన్ని నాశనం చేసే మొక్కలను నిషేధించాలి**



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు మంగళ వారం రోజు డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సదాశిపేట మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశిపేట పట్టణంలో గతంలో హరితహారం లో భాగంగా రోడ్లకు ఇరువైపులా అదేవిధంగా డివైడర్ పొడవునా కొను కార్పస్ మొక్కలను విపరీతంగా నాటించడం జరిగింది వీటివల్ల పర్యావరణానికి ప్రజలకు హానికరంగా ఉన్నాయి .ఈ మొక్కల నుంచి వెలవడే విషవాయువులతో చర్మ వ్యాధులు శ్వాస సంబంధిత వ్యాధుల అనారోగ్యంతో ప్రజలు ఇబ్బందుల పాలు కావలసి వస్తుంది. ఈ మొక్కలను నాటకూడదని గతంలో ప్రభుత్వాలు జీవోలు జారీ చేసిన గాని సదాశిపేట మున్సిపల్ అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా ఇవే మొక్కలను పెద్ద ఎత్తున పట్టణంలో నాటడం ఏంటని ప్రశ్నించారు వెంటనే ఈ మొక్కలను తొలగించి వీటి స్థానంలో వేరే మొక్కలను నాటించాలి పర్యావరణానికి ప్రజలకు ఉపయోగకరమైన చెట్లను నాటి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# రైతన్న నీటి కల నేరవేరేనా ?



**వాస్తవ తెలంగాణ న్యూస్:** సింగూరు ప్రాజెక్టు నుండి ఎడమ కాలువ ద్వారా ప్రతి సంవత్సరం వ్యవసాయం కోసం నీటిని విడుదల చేసేవారు .కానీ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం రైతులు వరి పంటను సాగు చేశారు. ఇప్పుడిప్పుడే కొందరు రైతులు తమ బోర్ల వద్ద నాట్లు వేస్తున్నారు .అయితే సింగూరు కాలువపై ఆధారపడ్డ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట సాగు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి తమ నారుమళ్ళను సిద్ధం చేశామని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .నీరు లేక ఎండిపోయే దశకు చేరుకున్నాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు వస్తుందని నారుమడులు వేశారు .కానీ ఇప్పటికీ వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నా ఎడమ కాలువ ద్వారా చుక్క నీరు రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మహాప్రభో నీరు వదలండి మా కుటుంబాలను ఆదుకొనండి అంటూ రైతన్నలు వేడుకుంటున్నారు .ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనరసింహ గారు విజయం సాధించారు .వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు .కావున మంత్రిగారు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివ పేట మండల పరిధిలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు ఎంఆర్ఎఫ్ పారిశ్రామ ఎదుట చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో ఇద్దరు త్రీవంగా గాయపడ్డ వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు గాయాలైన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా చౌటుకూరు మండలం శివంపేట గ్రామంలో వద్ద కారు ఆటో ఢీకొన్న సంఘటనలో దంపతులకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. అకోలానాందేడ్ జాతీయ రహదారిపై మంగళవారం సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు వెళ్తున్న కారు ఆటోను శివంపేట వద్ద. ఆటోలో ఉన్న దంపతులకు తీవ్రగాయాలయ్యాయి వెంటనే సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు, పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నంబర్ ప్లేట్ లేని 12 వాహనాలు సీజ్ .. కేసు నమోదు : ఎస్ఐ శివానందం



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** నేర నియంత్రణలో భాగంగా నంబర్ ప్లేట్ లోకి వాహనలపై ప్రత్యేక దృష్టి, తూప్రాన్ పట్టణంలో మంగళవారం రోజున ఎస్ఐ శివానంద%శీ% ఆధ్వర్యంలో నంబర్ ప్లేట్ లోకి వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని 5 బైకులు.7 ఆటోలు మొత్తం 12 వాహనాలకు ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం చాలన వేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని తిరిగి నంబర్ ప్లేట్లు బిగించిన తరువాత నే వాహనదారులకు ద్వి చక్ర వాహనం, ఆటోలను ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు చాలా నేరాల్లో నంబర్ లేని వాహనాలను గుర్తించలేకుండ వాహనాలను వాడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పించుకుంటున్నారని అన్నారు. నేరాలు నియంత్రణకు పోలీసులు చేపడుతున్న వాహన తనిఖీల చర్యలకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు కోరారు. వాహన తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో శ్రీకాకుళం జిల్లా జవాను మృతి

**అమరావతి :** జమ్ముకశ్మీర్ దోడా జిల్లాలోని దెసా అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన జవాన్ ఒకరు మృతి చెందాడు. శ్రీకాకుళం సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్రకు చెందిన డొక్కరి రాజేశ్ ఈ ఘటనలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.గత 7 సంవత్సరాలుగా ఆర్మీలో పనిచేస్తున్న రాజేశ్ మరణ వార్త కుటుంబంలో తీరని విషాదం నింపింది. మంగళవారం ఉదయమే రాజేశ్ మరణం వార్త తెలియగానే కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తనకు వచ్చే జీతంలో కొంత భాగం గ్రామంలోని పేద విద్యార్థుల చదువు కోసం సహాయం చేసేవాడని గ్రామస్తులు తెలిపారు.జమ్ముకశ్మీర్‌లోని దోడ్‌ ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ఏపీకి చెందిన రాజేశ్ ఉన్నారు. ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రరిస్టులు, భద్రతాసిబ్బందికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.వారిని దవాఖానకు తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరో ముగ్గురు జవాన్లు మరణించారని ఇండియన్ ఆర్మీ ఎక్స్ వేదికగా ప్రకటించింది. 20 నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని పేర్కొంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్రసంస్థ జైషే మహమ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది.

# ఆగస్టు 7న టాటా కర్వ్ లాంచింగ్.. ప్రీ-ఆర్డర్స్ ప్రారంభం

**హైదరాబాద్ :**ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ తన టాటా కర్వ్ కూపే ఎస్‌యూవీ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు చేసింది. వచ్చేనెల ఏడో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ), ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) వర్షన్లలో మార్కెట్లోకి రానున్న నేపథ్యంలో టాటా కర్వ్ ప్రీ బుకింగ్స్ అనుమతించింది. ఆసక్తి గల కస్టమర్లు రూ.21 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి ప్రీ బుకింగ్స్ చేసుకోవచ్చు. అయితే, అధికారికంగా టాటా మోటార్స్ ప్రీ-ఆర్డర్స్ ప్రారంభించలేదు. హ్యుండాయ్ క్రెటా కియా సెల్టోస్ ఫోక్స్‌వ్యాగన్ టైగూన్ , స్కోడా కుషాక్ తదితర కార్లకు టాటా మోటార్స్ ఫ్లాగ్ షిప్ కారు టాటా కర్వ్ గట్టి పోటీ ఇవ్వనున్నది. త్వరలో రానున్న సిట్రోన్ బాసాల్ట్ విజన్ కూపే ఎస్‌యూవీకంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లోనే టాటా కర్వ్ అత్యంత స్టైలిష్‌గా ఉంటుంది. 2022 ప్రారంభంలోనే టాటా మోటార్స్ . ఈ టాటా కర్వ్ మోడల్ కారును ఆవిష్కరించింది. ఈవీ సెగ్మెంట్‌తోపాటు ఐసీఈ మోడల్‌లోనూ వస్తున్న తొలి ఎస్‌యూవీ కూపే కారు ఇది. న్యూ టాటా పంచ్.ఈవీ మాదిరిగా పలు ఫీచర్లతో యాక్టివ్.ఈ ప్లాట్‌ఫామ్ రూపుదిద్దుకున్నది టాటా కర్వ్ . టాటా న్యూ ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ కారు 55-60 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తోపాటు సింగిల్ చార్జింగ్ చేస్తే సుమారు 450 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంటుంది.టాటా కర్వ్ కూపే ఎస్‌యూవీ 12.5 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ విత్ యూఐ, డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ కన్సోల్, 360 డిగ్రీ వ్యూ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, న్యూ ట్విన్ స్పోక్ స్టీరింగ్ వీల్ విత్ ఇల్యూ మినే టెడ్ టాటా లోగో, పెడల్ షిఫ్టర్స్ తదితర ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం బ్లైండ్ స్పాట్ మాని టరింగ్, లేన్ డిపార్చర్ వార్నింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ తదితర ఫీచర్లతో లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి.

# సీఎన్జీ వేరియంట్‌లో ఎక్స్‌టర్ హెచ్‌వై-సీఎన్జీ.. రూ.8.5 లక్షల నుంచి షురూ..!

**హైదరాబాద్ :** దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన న్యూ ఎస్‌యూవీ కారు ఎక్స్‌టర్ సీఎన్జీ వర్షన్ లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీతో మంగళవారం ఆవిష్కరించింది. న్యూ మోడల్ ఎక్స్‌టర్ కారును ఎక్స్‌టర్ హెచ్‌వై సీఎన్జీ డ్యూ అని పిలుస్తారు. ఇందులో ఒక పెద్ద సిలిండర్‌కు బదులు రెండు చిన్న సీఎన్జీ సిలిండర్లు ఉంటాయి. ఎక్స్‌టర్ హెచ్‌వై- సీఎన్జీ కారు మూడు వేరియంట్లు ఎస్, ఎస్ఎక్స్, ఎస్ఎక్స్ నైట్ ఎడిషన్లలో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ధర రూ.8.5 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ మైక్రో ఎస్‌యూవీ కారు కోసం ఆసక్తి గల కస్టమర్లు సమీప డీలర్ షిప్ వద్దకు వెళ్లి గానీ, ఆన్ లైన్ లో గానీ బుక్ చేసుకోవచ్చు.ఎక్స్‌టర్ హెచ్‌వై-సీఎన్జీ కారు 1.2 లీటర్ల ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 69 హెచ్పీ విద్యుత్, 95.2 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. అలాగే 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ తో వస్తోంది. 60 లీటర్ల కెపాసిటీ గల ట్యాంకుతో వస్తున్న ఈ కారు.. కిలో సీఎన్జీపై 27.1 కి.మీ మైలేజీ




ఎఫిషియెన్సీ కలిగి ఉంటుంది. డ్యుయల్ సిలిండర్ వేరియంట్ కస్టమర్లు సింగిల్ ట్యాంక్ వేరియంట్ కూడా ఎంచుకోవచ్చు. సింగిల్ సిలిండర్ గ్యాస్ ట్యాంక్ ఎంచుకున్న వారికి రూ.7,000 ధర తగ్గుతుంది.ఎక్స్‌టర్ హెచ్‌వై-సీఎన్జీ కారు ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, సింగిల్ పేన్ ఎలక్ట్రిక్ సన్ రూఫ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఆపిల్ కార్ ప్లే / ఆండ్రాయిడ్ ఆటోతోపాటు 8.0 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటాయి. సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, టీపీఎంఎస్, హిల్ స్టార్ట్ అసిస్ట్, పెట్రోల్ నుంచి సీఎన్జీకి స్మూత్‌గా షిఫ్ట్ కావడానికి ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ యూనిట్ కూడా ఉంటుంది.డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీతో వస్తున్న హ్యుండాయ్ తొలి కారు ఎక్స్ టర్ కానున్నది. త్వరలో హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, ఔరా సెడాన్ మోడల్ కార్లలోనూ ఈ టెక్నాలజీ రానున్నది. టాటా మోటార్స్ తర్వాత డ్యుయల్ సిలిండర్ సీఎన్జీ మోడల్ కారు తీసుకొస్తున్న కంపెనీగా హ్యుండాయ్ నిలిచింది. హ్యుండాయ్ మోటార్ ఇండియా ప్రతినిధి తరుణ్ గార్గ్ మాట్లాడుతూ కస్టమర్లకు మార్కెట్లోకి సుస్థిర, ఇన్నోవేటివ్ మొబిలిటీ సొల్యూషన్స్ అందించడానికి కట్టుబడి ఉన్నాం అని తెలిపారు. డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీతో ఎక్స్‌టర్ హెచ్‌వై-సీఎన్జీ కారును ఆవిష్కరించడానికి ఆసక్తితో ఉన్నాం అని చెప్పారు. కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఎక్స్‌టర్ హెచ్‌వై-సీఎన్జీ కారు రిలయబుల్, ఎఫిషియెంట్ ఆప్షన్‌గా నిలుస్తుందన్నారు.

# ఈ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

## ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ



**హైదరాబాద్ :** తెలంగాణలో రాగల ఐదురోజుల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్న దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఉన్న అల్పపీడనం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని విదర్భను ఆనుకొని ఉందని.. అనుబంధంగా ఉపరితల ఆవర్తం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొంది. అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య ప్రాంతాలను ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

బుధవారం నుంచి గురువారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇక గురువారం నుంచి శుక్రవారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు పలుచోట్ల భారీ వర్షాపాతం రికార్డయ్యింది. నిజామాబాద్ జిల్లా సలూరలో 126 మిల్లీమీటర్లు, నవీపేటలో 116, కరీంనగర్ జిల్లా గంగాధరలో 117 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# అంగన్వాడీలు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ :**అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగ న్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, సిబ్బందికి రూ.1 లక్ష ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరి ంచిదని మంత్రి సీతక్క తెలిపారు. అంగ న్వాడీలు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు గ్రీన్ సిగ్నల్ తెలం గాణ సర్కార్ అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి గుడ్ న్యూస్ చెప్పింది. అంగన్వాడీల ఆందోళనలపై సానుకూలంగా స్పందించింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై కీలక నిర్ణయం తీసు కుంది. అంగన్వాడీ టీచర్లకు పదవీ విరమణ తర్వాత రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీక రించింది. రెండు, మూడు రోజుల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. హైదరాబాద్ రహమత్ నగరంలో 'అమ్మ మాట-అంగన్వాడీ బాట' అనే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై స్పందించారు. రెండు మూడ్రోజులల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన అధికారిక జీవో విడుదల చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో



అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ హయంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు పడే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు పడుతున్నాయని మంత్రి సీతక్క అన్నారు. ఉద్యోగులకు సమస్యలు పరిష్కరిస్తామని, వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామన్నారు. మంత్రి సీతక్క ప్రకటనతో అంగన్వాడీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జీవో నెంబర్ 10 రద్దు సహా మిగతా సమస్యలు కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. అలాగే జీతాలు కూడా పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.జీవో నెంబర్ 10 రద్దు చేయాలి

జీవో నెంబర్ 10 రద్దు చేయాలని సోమవారం అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసలు తెలిపారు. ఎమ్మెల్యేల ఇల్లు, క్యాంపు కార్యాలయాలు ముట్ట డించారు. అంగన్వాడీలు, సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జులై 1 వరకు 65 ఏళ్లు నిండిన టీచర్లు, హెల్పర్లను పదవీ విరమణ చేయాలని జారీచేసిన జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని లేకపోతే డిమాండ్ల సాధన కోసం 19న శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.1 లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, రూ.5 వేల పింఛన్, జీవో నెం.10 రద్దు చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రెగ్నెన్సీ కోసం ప్రయత్నిస్తున్నారా? ఫోన్లో ఈ యాప్స్ ఉండాల్సిందే

**హైదరాబాద్ :**ప్రెగ్నెన్సీ కోసం ప్రయత్నించే వాళ్లకు చాలా రకాల సందేహా లుంటాయి. వాటన్నింటికీ సమాధానం చెప్పి, పరిష్కారాలు చెప్పే యాప్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో చూడండి.ప్రెగ్నెన్సీ కోసం ప్రయత్నిస్తున్నప్పుడు పీరియడ్స్ తేదీ, అండం విడుద లయ్యే సమయం.. ఇంకొన్ని విషయాలు ఎప్పటికప్పుడు గుర్తుం చుకోవాల్సిందే. ఇవే కాక ఈ విషయంలో కొన్ని సందేహాలు ఒటాయి. అలాంటప్పుడు పక్కాగా సహాయపడే కొన్ని యాప్స్ ఉంటాయి. వాటిని ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుంటే అన్ని వివరాలు ట్రాక్ చేసుకోవడం




సులువవుతుంది. మీ ప్రయత్నాన్ని ఇవి మరింత సులభం చేస్తాయి. అలాంటి కొన్ని యాప్స్ ఏంటో చూసేయండి.క్లూ పీరియడ్ ట్రాకర్ క్యాలెండర్ :

కేవలం పీరియడ్ ట్రాకింగ్ కోసమే కాకుండా అండం విడుదల సమయం, ఫర్టిలిటీ, మెంటల్ హెల్త్, సెక్స్ డ్రైవ్, నిద్ర లాంటి అనేక విషయాలను తెల్సుకోడానికి ఈ యాప్ సహాయ పడుతుంది. ప్రెగ్నెన్సీ కోసం ప్రయత్నిస్తున్న వాళ్లకి, ప్రెగ్నెన్సీ వద్దనుకుంటున్న వాళ్లకి, శరీరంలో వస్తున్న మార్పులు గమనించాలనుకునే వాళ్లకి ఇది ఉపయోగపడుతుంది.


# విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్‌ను తప్పు పట్టిన సీజేఐ,
# కొత్త ఛైర్మన్ ఎంపికపై కసరత్తు

**హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని సీజేఐ ఆదేశించారు.సుప్రీం కోర్టులో కేసీఆర్ పిటిషన్‌పై విచారణ తెలంగాణ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు సీజేఐ బెంచ్ విచారణ చేపట్టింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయడంతో బీఆర్ఎస్ అధినేత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మంగళ వారం ఉదయం కేసీఆర్ పిటిషన్‌పై ముఖుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. చత్తీస్‌ఘడ్‌తో చేసిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జూన్ 30వ తేదీ వరకు విచారణకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆ తర్వాత మరో నెల పాటు దానిని పొడిగించారు. ఈ పిటిషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాలపై మరో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయడం సరికాదంటూ



కేసీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించాన్ని సీజేఐ తప్పు పట్టారు. న్యాయమూర్తి న్యాయం చేయడమే కాకుండా న్యాయం చేసినట్టు,నిష్పాక్షికంగా కనిపించాలన్నారు. కమిషన్ ఛైర్మన్‌ను తప్పించాలని ఆదేశించారు .కేసీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో పరిధిని అతిక్రమించారని, ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశామని తెలిపారు. మార్కెట్ రేట్ కంటే తక్కువగా, యూనిట్ 3.90 రూపాయలకి మాత్రమే కొనుగోలు చేశామని రోహిత్గీ వాదించారు.మాజీ ముఖ్యమంత్రిపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఆర్టీఐలు వేశారని, ఇది కక్ష సాధింపు చర్య మాత్రమేనన్నారు. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారని, ఈ ఆర్ సి ఉండగా, మళ్లీ విచారణ కమిషన్ అవసరం లేదని రోహత్గీ వాదించారు. అత్యవసర పరిస్థితుల్లో టెండర్లు లేకుండా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని, మరో రాష్ట్ర ప్రభుత్వము నుంచే విద్యుత్ కొనుగోలు చేశామని, ప్రభుత్వ సంస్థల ద్వారానే భద్రాద్రి థర్మల్ కు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడామని పేర్కొన్నారు.ఈ క్రమంలో విచారణ జరుగుతుండగా కమిషన్ ఛైర్మన్ ప్రెస్ మీట్ ఎలా పెడతారని, కమిషన్ చైర్మన్ ఎలా తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తారని, తక్షణం మరొక జడ్జిని నియమించాలని ఆదేశించారు. దీంతో మధ్యాహ్నం రెండు గంటల్లోగా మరో న్యాయమూర్తిని కమిషన్ ఛైర్మన్‌గా నియమించడానికి తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. భోజన విరామం తర్వాత విద్యుత్ ఒప్పందాలపై ఏర్పాటు చేసిన కమిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడనుంది. కొత్త కమిషన్ ఛైర్మన్ ఎంపికపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.సుప్రీం కోర్టు విచారణ నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ కొనుగోలు నిర్ణయాలపై విచారణ కొనసాగనుంది. కమిషన్ చైర్మన్ విషయంలో మాత్రమే కేసీఆర్‌కు ఊరట తెలుస్తోంది.


# ఆర్ఎంపీ వైద్యం వికటించి బాలుడు మృతి!
## తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విచారణ



**హైదరాబాద్ :**కుక్క కాటుకు గురైన బాలుడికి ఆర్ఎంపీ వైద్యుడు చేసిన చికిత్స వికటించి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై తెలంగాణ వైద్య మండలి విచారణ చేపట్టింది.కుక్క కాటుకు ఆర్ఎంపీ చికిత్సతతో బాలుడి మృతి చెందడంపై విచారణ నెల రోజుల కిందట కుక్క కాటుకు గురైన బాలుడు.. తాజాగా ఆర్ఎంపీ ఇంజక్షన్ వేసిన కొద్ది రోజులకు అకస్మాత్తుగా అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఆర్ఎంపీ ఇంజక్షన్ వేయడం వల్లే బాలుడు మృతి చెందాడని సోషల్ మీడియాలో వైరల్ కాగా విషయం తెలంగాణ వైద్య మండలికి చేరింది. దీంతో సుమోటాగా స్వీకరించి విచారణకు ఆదేశించింది.స్థానికులు తెలిపిన ప్రకారం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కావటి కోటేశ్వర్, సరిత దంపతులకు ముగ్గురు సంతానం. అందులో పెద్ద వాడైన కావటి మణిదీప్(10) హసన్ పర్తి మండలంలోని జ్యోతిబాపూలే గురుకుల స్కూల్ లో ఐదో తరగతి చదువుతున్నాడు.ఈ క్రమంలోనే కొద్ది రోజుల కిందట కుక్క కాటుకు గురయ్యాడు. ఆ తరువాత వరంగల్ ఎంజీఎంలో రేబిస్ వ్యాక్సిన్ వేసుకోగా, ఈ నెల 11న మరో ఇంజక్షన్ వేయాల్సి ఉంది. కానీ కుటుంబ సభ్యులు మణిదీప్ ను అంతదూరం తీసుకెళ్లలేక మణిదీప్ ను స్థానిక ఆర్ఎంపీ అశోక్ వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆర్ఎంపీ అశోక్ ఇంజక్షన్ వేసి పంపించాడు.ఇదిలాఉంటే సోమవారం ఉదయం మణిదీప్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. కళ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మణిదీప్ చనిపోయినట్లు నిర్ధారించారు.దీంతో ఆర్ఎంపీ వైద్యం వికటించడం వల్లే బాలుడు చెందినట్లు విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా సదరు ఆర్ఎంపీ, గుట్టుచప్పుడు కాకుండా మృతుడి కుటుంబ సభ్యులతో రహస్యంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రచారం జరుగుతుండటం గమనార్హం.సుమోటాగా స్వీకరించిన తెలంగాణ వైద్య మండలికుక్కకాటుకు గురైన బాలుడు ఆర్ఎంపీ ఇంజక్షన్ వేయడం వల్లే అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు ప్రచారం జరగగా, విషయం కాస్త తెలంగాణ వైద్య మండలి వరకు చేరింది. దీంతో టీజీఎంసీ వెంటనే స్పందించి కేసును సుమోటాగా స్వీకరించింది. ఈ మేరకు ముదిగొండ ఘటనపై వరంగల్ జిల్లా యాంటీ క్వాకరీ బృందానికి విచారణ జరిపి నివేదిక అందించాలని టీజీఎంసీ ఛైర్మన్ మహేశ్ కుమార్, రిజిస్ట్రార్ లాలయ్య సోమవారం ఆదేశించారు.ఈ మేరకు వరంగల్ టీజీఎంసీ సభ్యుడు శేషు మాధవ్, టీజీఎంసీ రిలేషన్ కమిటీ ఛైర్మన్ నరేశ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, వరంగల్ ఐఎంఏ ప్రెసిడెంట్ అన్వర్ మియా, వరంగల్ హెచ్ఆర్డీఏ అధ్యక్షుడు కొలిపాక వెంకటస్వామి, థానా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రాకేశ్ నేతృత్వంలోని వైద్య బృందం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి విచారణ చేయనున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు.దీంతో సోమవారం డాక్టర్ల బృందం ప్రాథమికంగా వివరాలు సేకరించినట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో క్షేత్రస్థాయి విచారణ జరిపి, నివేదిక మేరకు యాక్షన్ తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాగా ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స వరకే పరిమితం కావాల్సి ఉండగా, వైద్యం చేస్తుండటం వల్ల తరచూ ఇలాంటి మరణాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బాలుడి మరణంపై గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్‌లో దంచి కొడుతున్న వర్షాలు
# పొంగి ప్రవహిస్తున్న వాగులు


**హైదరాబాద్ :**బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనానికి తోడు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో ఉమ్మడి ఆదిలాబాద్ లోని పలు నియోజక వర్గాల్లో సోమవారం రాత్రి వర్షం దంచి కొట్టింది.ఆదిలాబాద్‌లో భారీ వర్షాలు బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనానికి తోడు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో ఉమ్మడి ఆదిలాబాద్ లోని పలు నియోజక వర్గాల్లో సోమవారం రాత్రి వర్షం దంచి కొట్టింది. రెండు గంటల పాటు ఏకదాటిగా కురిసిన వర్షంతో పలు గ్రామాల్లో, పట్టణాలలో రహదారులు జలమయమయ్యాయి.నిర్మల్ జిల్లా కేంద్రం లో డాక్టర్స్ లైన్, శివాజీ చౌక్, శాస్త్రి నగర్ లో రోడ్లపై వర్షపు నీరు ప్రవహించడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వర్షంలో తడిసి ముద్దయ్యారు. నిర్మల్ బాసర, కుబీర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ



జలమయమయ్యాయి.పంటల సాగు కోసం గత కొన్ని రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో సాగు చేసిన సోయా, పత్తి, కంది పంటకు మేలు చేకూరనుంది.

ఖానాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసాయి. నియోజకవర్గంలోని పలు మండలాల్లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అలాగే జన్నారం, ఉట్నూర్, తదితర మండలాల్లో తేలికపాటి వర్షాలు పడ్డాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు మండలాల్లో మోస్తారు వర్షాలు పడతాయని, ఒకటి రెండు మండలాల్లో భారీ వర్షాలు కురవచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.స్వర్ణ వాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:స్వర్ణ జలాశయం పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మి అన్నారు. జలాశయం పరివాహక ప్రాంతంలో వర్షాలు కురిసే అవకాశముందని సోమవారం రాత్రి వరద గేటు నుండి దిగువకు నీటిని వదలనున్నట్టు తెలిపారు. స్వర్ణ వాగు పరివాహక గ్రామాల ప్రజలు, పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వాగులో చేపల వేటకు వెళ్ళవద్దని కోరారు.కడెం ప్రాజెక్టులోకి కొనసాగుతున్న నీటి ప్రవాహం ఎగువ ప్రాంతాల నుండి కడెం ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# మార్కెట్లోకి వస్తున్న ఫేక్ గుడ్లు,ఇంట్లోనే ఫేక్ గుడ్లు,
## నిజమైన గుడ్ల మధ్య తేడాను గుర్తించండిలా



**హైదరాబాద్ :**గుడ్లు ఆరోగ్యానికి ఎంతో మంచివి. అయితే మార్కెట్లోకి ఫేక్ గుడ్లను కూడా విడుదల చేస్తున్నారు. వాటిని తినడం ఎంతో ప్రమాదకరం. ఫేక్ గుడ్లను ఎలా గుర్తించాలో తెలుసుకోండి. గుడ్డును సంపూర్ణ ఆహారంగా భావిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల్లో ఎంతోమంది గుడ్డును పోషకాహారంగా తింటారు. అయితే మార్కెట్లోకి నకిలీ గుడ్లు కూడా వస్తున్నాయి. ఈ ఫేక్ గుడ్ల వల్ల ఆరోగ్య ప్రమాదాలు అధికంగా వచ్చే అవకాశం ఉంది. మీరు సురక్షితమైన ఆహారాన్ని మాత్రమే తినాలనుకుంటే నకిలీ గుడ్లు, నిజమైన గుడ్ల మధ్య తేడాను తెలుసుకోవాలి. నకిలీ గుడ్లను కృత్రిమంగా తయారు చేస్తారు. కొన్ని రసాయనాలు, జెలెటిన్, కృత్రిమ రంగులు, సింథటిక్ పదార్థాలు ఉపయోగించి ఈ నకిలీ గుడ్లను తయారు చేసి అమ్ముతారు. ఇవి ఎలాంటి పోషకాలను కలిగి ఉండవు. పైగా రసాయనాలను కలిగి ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రమాదకరం. నకిలీ గుడ్లు, ఫేక్ గుడ్ల మధ్య తేడాను తెలుసుకుంటే మన ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారమవుతాము.నకిలీ గుడ్లను ఇలా గుర్తించండి?1. నిజమైన గుడ్డు పెంకు సాధారణంగా కరుకుగా ఉంటుంది.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో మరో
## ఇద్దరిని అరెస్ట్ చేసిన సీబీఐ




**హైదరాబాద్ :**దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. ఇప్పటికే కేసుతో సంబంధం ఉన్న పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో ఇద్దరిని సీబీఐ అరెస్ట్ చేసింది.అరెస్టైన వారిని బీహార్‌లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్, జార?ండ్‌లోని హజారీబాగ్‌కు చెందిన రాజు సింగ్‌గా గుర్తించారు. పంకజ్ కుమార్ పేపర్ లీక్ మాఫియాలోని వ్యక్తిగా అధికారులు భావిస్తున్నారు. ఇతడు నీట్-యూజీ ప్రశ్నపత్రాలను దొంగలించినట్లు ఆరోపించారు. ఇక ప్రశ్నపత్రాన్ని లీక్ చేయడంలో పంకజ్‌కు రాజు సహాయం చేసినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్న సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాకీ అలియాస్ రాకేష్ రంజన్‌తో సహా మరో 13 మంది నిందితులను సీబీఐ జూలై 12న బీహార్‌లో కస్టడీలోకి తీసుకున్న విషయం తెలిసిందే.మరోవైపు నీట్-యూజీ పరీక్షల్లో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం గత గురువారం విచారణ జరిపిన విషయం తెలిసిందే. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు స్వీకరించింది. ఈ కేసులో వాదనలు జరిగే ముందు అఫిడవిట్లను పరిశీలించాల్సి ఉండడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణను జులై 18 (గురవారానికి)కి వాయిదా వేసింది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లపై పిటిషనర్లు స్పందనను దాఖలు చేయాల్సి ఉండగా.. విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నది.

## ఆర్టీసీ బస్సులో రూ.36 లక్షలు చోరీ..
## జడ్చర్లలో ఘటన



**జడ్చర్ల :** ఆర్టీసీ బస్సులో రూ.36 లక్షలు చోరీకి గురైన ఘటన మహబూ బ్‌నగర్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకున్నది. జడ్చర్లసీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దామోదర్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తి స్తున్నాడు. అయితే, కర్నూల్‌లో ఉంటున్న చెల్లెలి అవసరం నిమిత్తం తన పీఎఫ్, జీపీఎఫ్ డబ్బుల నుంచి రూ.36 లక్షలు తీసుకొా ని హైదరాబాద్‌లోని జేబీఎస్ బస్టాండ్‌లో పికెట్ డిపోకు చెందిన (టీఎస్09జెడ్7840) బస్సులో ఎక్కాడు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్నది. డబ్బులు ఉన్న బ్యాగును సీటుపై ఉన్న క్యాబిన్‌లో పెట్టాడు.జడ్చర్ల బస్టాండ్‌లో టీ కోసం పది నిమిషాలు బస్సును నిలుపగా.. దామోదర్ టిఫిన్ చేయడానికి బ్యాగు తీస కొని కిందకు దిగాడు. బ్యాగు బరువులో తేడా అనిపించడంతో తెరిచి చూడగా.. అందులో నాలుగు అరలీటర్ వాటర్ బాటిళ్లు దర్శనమిచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు అపహరించినట్లు గుర్తించిన దామోదర్ జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. బస్సులోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అయితే, బస్సులో ఒక వ్యక్తి అటూఇటూ అనుమానాస్పదంగా తిరిగినట్లు బాధితుడు తెలిపాడు. దామోదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

## హెచ్ఐవీ నిర్మూలనకు సూది మందు..
## పరీక్షలు విజయవంతం..!




**హైదరాబాద్ :**హెచ్ఐవీ ఇన్ఫెక్షన్ నుంచి మనుషులను కాపాడేందుకు తయారు చేసిన సూది మందు పరీక్షలు విజయవ ంతమ య్యాయి. దక్షిణాఫ్రికా, ఉగాండాలలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ సత్ఫలితాలను చూపించాయి. లెనకపవిర్ ఇంజెక్షన్ ఆరు నెలలకు ఒకసారి చొప్పున, ఏడాదికి రెండుసార్లు ఇవ్వడంవల్ల యువతులను హెచ్ఐవీ నుంచి కాపాడవచ్చని ఈ పరీక్షల్లో స్పష్టమైంది.రోజువారీ మాత్రల రూపంలో ఉన్న ఇతర హెచ్ఐవీ ఔషధాల కన్నా లెనకపవిర్ ఇంజెక్షన్ మెరుగైనదా.. కాదా..? అనే అంశాన్ని ఈ పరీక్షల్లో విశ్లేషించారు. ఈ మూడు ఔషధాలు ప్రీ-ఎక్స్‌పోజర్ ప్రొఫిలాక్సిస్ (పీఆర్ఈపీ) డ్రగ్స్ అని పరిశోధకులు తెలిపారు. ఈ ఇంజెక్షన్‌ను అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు గిలీడ్ సైన్సెస్ ఓ ప్రకటనలో తెలిపింది.

## హరితహారం చెట్టు నరికివేత..
## రూ.4 వేల జరిమానా విధించిన అధికారులు



**అచ్చంపేట టౌన్, జూలై 16 :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహ దారిని అనుసరించి ఉన్న దుకాణాల వద్ద ఓ చెట్టును నరికివేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం లోఈ మొక్కను నాటగా పెరిగి పెద్దయింది. అయితే సమీపంలోని దుకాణంలో పనిచేస్తున్న పర్వతాలు అనే వ్యక్తి మంగళవా రం ఒక చెట్టును కొట్టేశాడు. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ దృష్టికి తీసుకెళ్లారు.అతడి ఆదేశాల మేరకు పర్వతాలుకు రూ.4 వేల జరిమానా విధించినట్లు సిబ్బంది తెలిపారు. అలాగే కొట్టేసిన చెట్టు స్థానంలో మరో మొక్క నాటాలని సూచించారు. ఎవరైనా చెట్లను కొట్టేస్తే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుడగ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,

## ఎక్కువ వడ్డీ రేటుతో కొత్త ఎఫ్ డీ స్కీమ్స్ ను ప్రారంభించిన బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

**హైదరాబాద్ :**బ్యాంక్ ఆఫ్ బరోడా ఇన్వెస్టర్ల కోసం రెండు ప్రత్యేక ఫిక్స్డ్ డిపాజిట్ స్కీమ్ లను అందు బాటులో ఉంచింది. ఒకటి 7.15 శాతంతో 333 రోజుల కాలపరిమితి ఉన్న స్కీమ్ కాగా, మరొకటి 7.25 శాతం వడ్డీ శాతంతో 399 రోజుల కాలపరిమితితో ఉంటుంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా కొత్త ఎఫ్ డీ పథకాన్ని ప్రారంభించింది.బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రత్యేక ఫిక్స్డ్ డిపాజిట్ స్కీమ్ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర. బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రత్యేక కాలపరిమితి కలిగిన ఫిక్స్డ్ డిపాజిట్ పథకాలను ప్రారంభి ంచాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా ఇప్పుడు పెట్టుబడి దారుల కోసం రెండు ప్రత్యేక డిపాజిట్ పథ ాకాలను అందిస్తోంది. 333 రోజుల కాల పరిమితి కలిగిన మాన్సూన్ ధమాకా డిపాజిట్ స్కీమ్, ఇది సంవత్సరానికి



7.15 శాతం వడ్డీ రేటుని అందిస్తుంది. మరో పథకం 399 రోజుల మాన్సూ న్ ధమాకా డిపాజిట్ స్కీమ్. ఇది డిపాజిటర్లకు 7.25 శాతం వడ్డీని అందిస్తుంది. తాజా ఎఫ్డీ వడ్డీ రేట్లు 2024 జూలై 15 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎఫ్ డీ స్కీమ్స్అదనంగా, 360 రోజుల ఫిక్స్డ్ డిపాజిట్ పై 7.10 శాతం వడ్డీని అందించే పథకాన్ని కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా అందిస్తోంది. సాధారణంగా, షార్ట్ టర్మ్ డిపాజిట్లు తక్కువ వడ్డీ రేటును అందిస్తాయి, అంటే 4.25 శాతం నుండి 6.85 శాతం (333 రోజులు మరియు 360 రోజులు మినహా) మధ్య వడ్డీని అందిస్తాయి.బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎఫ్ డీ స్కీమ్స్అదేవిధంగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వేర్వేరు కాలపరిమితికి నాలుగు ప్రత్యేక ఎఫ్ డీ పథకాలను అందిస్తుంది. అవి 200 రోజులు, 400 రోజులు, 666 రోజులు, 777 రోజుల కాల పరిమితితో కూడిన స్కీమ్స్. వీటిలో 200 రోజుల డిపాజిట్ కు 6.9 శాతం, 400 రోజుల డిపాజిట్ కు 7.10 శాతం, 666 రోజుల డిపాజిట్ కు 7.15 శాతం, 777 రోజుల డిపాజిట్ కు 7.25 శాతం వడ్డీ శాతం లభిస్తుంది. తాజా వడ్డీ రేట్లు 2024 జూలై 8 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రత్యేక కాలపరిమితి డిపాజిట్లపై మాత్రమే అత్యధిక వడ్డీ రేట్లను అందిస్తుండటం గమనార్హం. చాలా ప్రత్యేక కాలపరిమితి పథకాలు 7 శాతం వరకు వడ్డీ రేటును కలిగి ఉండగా, ఇతర డిపాజిట్లు సంవత్సరానికి 7 శాతం కంటే తక్కువ వడ్డీని అంది స్తాయి.ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్ లు కూడా ఐసీఐసీఐ బ్యాంక్ తన ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను జూలై 2, 2024 నుండి సవరించింది.

## భారీ డిస్కౌంట్‌తో సీఎంఎఫ్ ఫోన్ 1.. కొనాలి అంటే ఈ టైమ్‌కి రెడీగా ఉండండి



**హైదరాబాద్ :**టెక్ కంపెనీ నథింగ్‌కు చెందిన చౌకైన స్మార్ట్ ఫోన్ సీఎంఎఫ్ ఫోన్ 1 రెండోసారి జూలై 17 మధ్యాహ్నం 12 గంటలకు అమ్మకానికి అందుబాటులోకి రానుంది. సేల్ సందర్భంగా ఈ ఫోన్ బంపర్ డిస్కౌంట్లు, ఆఫర్లతో విక్రయిస్తోంది.సీఎంఎఫ్ ఫోన్ 1 సెకండ్ సేల్ కొనాలని అనుకునేవారికి మరో అవకాశం వచ్చింది. నథింగ్ కంపెనీకి చెందిన చౌకైన స్మార్ట్ ఫోన్ సీఎంఎఫ్ ఫోన్ 1 రెండో అమ్మకానికి అందుబాటులోకి వస్తుంది. జూలై 17 మధ్యాహ్నం 12 గంటలకు అమ్మకానికి రానుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 తొలి సేల్ ప్రారంభం కాగానే ఈ ఫోన్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రికార్డు స్థాయిలో సీఎంఎఫ్ ఫోన్ 1ను 3 గంటల్లోనే లక్ష మంది కొనుగోలు చేశారు.అత్యంత చౌకైన స్మార్ట్ ఫోన్ గా సీఎంఎఫ్ ఫోన్ 1 లాంచ్ అయింది. రిమూవబుల్ బ్యాక్ కవర్ ఈ ఫోన్ ప్రత్యేకత. రెండో సేల్ లో ఈ ఫోన్ ను ఎంతకు కొనుగోలు చేయవచ్చో, ఫోన్‌లో ఉన్న ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం:సీఎంఎఫ్ ఫోన్ 1 సేల్ ఆఫర్లుసీఎంఎఫ్ ఫోన్ 1 ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయిస్తున్నారు. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ లేదా డెబిట్ కార్డుతో ఫోన్ కొనుగోలు చేస్తే రూ.1000 డిస్కౌంట్ లభిస్తుంది. బ్యాంక్ డిస్కౌంట్ తర్వాత ఫోన్ 6 జీబీ ర్యామ్ వేరియంట్ ధర ఉండనుంది.

## కరీంనగర్ నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు..

# గురుపౌర్ణమి స్పెషల్ సర్వీసులు




**హైదరాబాద్ :**గురు పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులను నడుపుతోంది. కరీంనగర్ నుంచి రెండు ప్రత్యేక బస్సుల్ని నడపనున్నారు.కరీంనగర్ నుంచి అరుణాచల బస్ సర్వీస ులు జూలై 21 గురుపౌర్ణమి సందర్భంగా అరుణ చలం వెళ్ళే భక్తుల కోసం టిజిఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి రెండు బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. ఒకటి వేములవాడ నుంచి మరొకటి గోదావరిఖని నుంచి అరుణాచలం దివ్య క్షేత్రానికి స్పెషల్ బస్సు వేసినట్లు ప్రకటించారు. అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్ళే భక్తులు ఆర్టీసీ బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. రెండు బస్సులు 19న రాత్రి 7గంటలకు ప్రారంభమై కరీంనగర్ మీదుగా బయలుదేరుతాయని తెలిపారు. గోదావరిఖని నుంచి సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సు 19న రాత్రి 7 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటల 45 నిమిషాలకు కరీంనగర్ కు చేరుకుంటుందన్నారు. కరీంన గర్ నుంచి కాణిపాకం వరసిద్ధి వినాయక దేవాలయం, మహాలక్ష్మీ ఆలయం, వేలూరు గోల్డెన్ టెంపుల్ మీదుగా 20న రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుం టుందన్నారు.అదే విధంగా వేములవాడ నుండి 19న రాత్రి 8 గంటలకు బయలు దేరే బస్సు కరీంనగర్ మీదుగా కాణి పాక వరసిద్ధి వినాయక, శ్రీ మహాలక్ష్మీ ఆలయాలతో పాటు గోల్డెన్ టెంపుల్ లను దర్శించుకుని 20న రాత్రి 8 గం టలకు అరుణాచలానికి చేరుకుంటుందని వివరించారు.21న అరుణాచలం గిరిప్రదక్షిణ, దర్శనం అనంతరం అదేరోజు రాత్రి 5 గంటలకు తిరుగు ప్రయాణం కానున్న స్పెషల్ బస్సులు శక్తిపీఠం గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ అమ్మవారు దర్శనం చేసుకోవడం జరుగు తుందన్నారు. 22న సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ మీదుగా వేములవాడ నుంచి బయలుదేరిన బస్సు వేములవాడ కు, గోదావరిఖని నుంచి బయలుదేరిన బస్సు గోదావరఖనికి చేరుకుంటుందని తెలిపారు.బస్ చార్జీలు... ముందస్తు రిజర్వేషన్..ప్రత్యేక బస్సులో గోదావరిఖని నుంచి పెద్దలకు 4850, పిల్లలకు 4050 రూ.లు, కరీంనగర్ నుంచి పెద్దలకు 4500, పిల్లలకు 3800 రూపాయలు చార్జి వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వేములవాడ నుండి అరుణాచలం వరకు పెద్దలకు 4500/- రూ.లు, పిల్లలకు 3800/- రూ.లు బస్ చార్జీ ఉంటుం దన్నారు.గోదావరిఖని బస్ సర్వీసుకు సంబంధించి ముందస్తు రిజర్వేషన్ కొరకు సర్వీసు నెంబర్ 69999 ను ఎంపిక చేసుకుని చేసుకోవాలని, వేములవాడ నుంచి బయలుదేరి బస్సు కోసం సర్వీస్ నెంబర్ 75555 ను ఎంపిక చేసుకొని ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని కోరా రు. ఆసక్తిగల భక్తులు ఈ అవకాశాన్ని కోరారు.

# రైతుల అభిప్రాయం తర్వాతే ప్రభుత్వ జీవోగా

## విడుదల చేస్తామన్న డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ :** రైతు భరోసాపై రైతులు వెల్లడించిన అభిప్రాయాలే ప్రభుత్వ జీవోగా రాబోతోందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రైతు భరోసా ఉత్తర్వులపై మంత్రి భట్టి అభిప్రాయ సేకరణ

తెలంగాణలో వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి స్పష్టం చేశారు. రైతు భరోసా పథక విధివిధానాలపై ఉమ్మడి వరం గల్ జిల్లా విస్తృత సమావేశాన్ని సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించగా, మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జి మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యా వరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తదితరులు హాజ రయ్యారు.ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు భరోసాపై అన్ని జిల్లాల్లో అభిప్రాయాలు సేకరిస్తు న్నామని, వాటిని క్రోడీకరించి శాసనసభలో చర్చిస్తామని స్పష్టం చేశారు. సభలో అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి చరిత్రాత్మక నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలిపారు. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసే సమయంలో రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అయినా ఇచ్చిన హామీల అమలుకు వెనకడుగు వేయడం లేదన్నారు.ఇదివరకు వరంగల్ లో రాహుల్ గాంధీ వివిధ హామీలతో రైతు డిక్లరేషన్ ప్రకటించారని, అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి సర్కారు ముందుకెళ్తోందని పేర్కొన్నారు.




ప్రజలు కట్టే పన్ను తో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని, సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఆలోచనల మేరకు నిర్ణయాలు ఉంటాయన్నారు.

తొందర్లోనే పంటల బీమా కూడా ఇస్తాంతెలంగాణలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు వెల్లడిం చారు.ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగు తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని, కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణయ ానికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఇన్సురెన్స్ కంపెనీలతో చర్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను, నిరుద్యోగులను రెచ్చగొట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం ప్రయత్నం చేస్తోందన్నారు.

ఇన్కమ్ టాక్స్, పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయ దని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామన్నారు.పశువులకూ బీమా రైతుబంధు విషయంలో కటాఫ్ పెట్టుకో వాలని గత ప్రభుత్వానికి తాను చెప్పానని, అయినా వినకుండా రైతుబంధు వర్తింప జేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిందని పర్యావరణ, అటవీ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఇందిరా గాంధీ నిరుపేదలకు అంది ంచిన భూములకు ధరణి పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు.పంటలకు బీమా ఎలా చేస్తున్నామో అదేవి ధంగా పశువులకు కూడా బీమాను వర్తింప చేస్తే బాగుంటుందన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో అందించిన పథకంలో లోపాలు ఉన్నాయన్నారు. నిజమైన రైతులకు, కష్టపడే రైతులకు రైతుబంధుతో అన్యాయం జరుగుతుం దన్నారు. పేరుకే పెట్టుబడి పథకం అయినా నిజమైన రైతులకు అందలేదన్నారు. అసలైన రైతులకు రైతు భరోసా అందించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.జిల్లాల అభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహించి రైతుల అభిప్రాయాలను తీసుకొని ఒక మంచి నిర్ణయంతో మంచి పాలసీని తీసుకురానున్నట్లు వివరిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయ ుక్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజుఉమ్మడి పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కేంద్రంపై

# పోలీసుల దాడులు, వ్యాపారి అరెస్ట్




**సంగారెడ్డి :**సంగారెడ్డి జిల్లాలో నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై పోలీసులు దాడులు నిర్వహించారు. నకిలీ పేస్ట్ తయారు చేస్తున్న వ్యాపారిని అరెస్ట్ చేసి,పరిశ్రమను సీజ్ చేశారు.సంగారెడ్డిలో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వ్యాపారి అరెస్ట్

సంగారెడ్డి జిల్లాలో నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై పోలీసులు దాడులు నిర్వహించారు. నకిలీ పేస్ట్ తయారు చేస్తున్న వ్యాపారిని అరెస్ట్ చేసి,పరిశ్రమను సీజ్ చేశారు.సంగారెడ్డి : సమాజంలో నకిలీ ఉత్పత్తులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వారిపై పోలీసులు,ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఏదో ఒకచోట రహస్యంగా నకిలీ ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ఏది నకిలీ,ఏది స్వచ్ఛమైనదో తెలుసుకోవడం కష్టంగా మారింది.మార్కెట్ లో ఏది కొనాలన్నా వినియోగదారులు భయపడుతున్నారు. మనం నిత్యం వంటలలో ఉపయోగించే అల్లం వెల్లుళి పేస్ట్ ను కూడా కల్తీ చేస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో గోప్యంగా తయారు చేస్తున్న నకిలీ అల్లం వెల్లులి పేస్ట్ కేంద్రంపై పోలీసులు దాడులు నిర్వహించారు. నాసిరకం అల్లం వెల్లులి పేస్ట్ తయారు చేస్తూ జిల్లా వ్యాప్తంగా సప్లై చేస్తున్నవ్యాపారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి సుమారు 600 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి రూరల్ సీఐ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంఅక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే దురాశతో సంగారెడ్డి జిల్లా కంది మండలం జుక్కల్ గ్రామానికి చెందిన మహ్మద్ వసీం అనే వ్యక్తి ఆరు నెలలుగా తహ ఫుడ్స్ పేరుతో నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు జూన్ 4 న ఎస్ఐ విజయ్ కుమార్ గౌడ్,ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ తో కలిసి ఆ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. దీంతో అల్లం వెల్లుల్లి తయారీకి వినియోగిస్తున్న పదార్థాల శాంపిల్స్ ను సేకరించి హైదరాబాద్ ల్యాబ్ కు పంపించారు. కాగా పరీక్షలలో అది నాసిరకం పేస్ట్ అని రిపోర్ట్ వచ్చింది.తక్కువ ధర కలిగిన ముడి పదార్థాలను గూనాగూ ఖీరాణా% పేరుతో తక్కువ ధర కలిగిన ఇతర ముడి పదార్థాలను వినియోగించి నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నాడు. కాగా పరిశ్రమలో ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా అక్రమంగా నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు తరలిస్తూ తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నాడు.ఈ అల్లం వెల్లులి పేస్ట్ ప్రజల ఆరోగ్యానికి హానికరమని పై వ్యక్తిపై చట్టరిత్య కఠిన చర్య తీసుకోవాలని ఫుడ్ తెలిపారు.

### ధనిక రైతులపై కూడా పన్ను భారం పడనుందా?

## కేంద్రం ఆలోచన ఏంటి?

**హైదరాబాద్ :**కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు రెడీగా ఉంది. అయితే పన్నుల ఎలాంటి మార్పులు వస్తాయోనని అందరికీ ఆసక్తిగా ఉంది. మరో విషయం ఏంటంటే ధనిక రైతులపై పన్ను భారం పడుతుందా అనే చర్చ కూడా నడుస్తోంది.ధనిక రైతులపై పన్ను భారం వేస్తారా?కేంద్ర బడ్జెట్ సమర్పణకు రోజు దగ్గర పడుతున్న కొద్దీ అంచనాలు పెరుగుతున్నాయి. ఒకవైపు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వస్తోంది. మరోవైపు ధనిక రైతులపై పన్ను విధించే అంశం కూడా చర్చకు రానుందని చెబుతున్నారు. రైతులకు మంచి జరిగేలా ఈసారి బడ్జెట్ ఉండనుందని పలువురు అభిప్రాయ పడుతు న్నారు. అయితే ధనిక రైతులపై పన్ను భారం వేస్తారా అనే



చర్చ కూడా ఎక్కువగా ఉంది.ధనిక రైతులపై ఆదాయపు పన్ను విధించే ఆలోచన ఉందని గత జనవరిలో వార్తలు వచ్చాయి. ధనిక రైతులు ఆదాయపు పన్ను చెల్లించాల్సి రావచ్చని ఆర్బీఐ సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు. దీనిపై అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. ధనిక రైతులపై పన్ను భారం పడే అవకాశం ఉందని చాలా మంది అభిప్రాయపడ్డారు. అయితే ఆదాయపు పన్ను విషయంలో పారదర్శకత తీసుకురావడానికి ధనిక రైతులపై ఆదాయపు పన్ను విధించాలని నిర్ణయించే అవకాశం ఉంది. పేద రైతులకు ఆర్థిక సహా యం అందించే ప్రభుత్వం ధనిక రైతుల నుంచి పన్ను వసూలు చేయాలని నిర్ణయిం చుకోవచ్చని కూడా నిపుణులు కొంతమంది అంటున్నారు. ప్రస్తుతం రైతుల నుంచి ఆదాయపు పన్ను వసూలు చేయడం లేదు. ధనిక రైతులకు తక్కువ రేటుతో ఆదాయపు పన్ను విధించే అవకాశం ఉందని గోయల్ గతంలో తెలి పారు.సహజంగానే బడ్జెట్ సందర్భంగా పన్ను విధానాలను ప్రకటిస్తారు. కొత్త పన్ను విధానం, పాత పన్ను విధానం అనే రెండు ఆప్షన్లను ప్రభుత్వం ఇచ్చింది. రెవెన్యూ రసీదులు (పన్ను రాబడి, పన్నుయేతర ఆదాయం), మూలధన రశీదులు (రుణాలు, రుణాల రికవరీ) ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సేకరిస్తుంది. మరి ఈసారి ధనిక రైతులపై పన్ను భారం పడుతుందో లేదో చూడాలి.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఆఫర్ చేస్తున్న భారతి ఎయిర్టెల్

**హైదరాబాద్ :**ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు శుభవార్త. ప్రముఖ టెలీకాం సంస్థ భారతి ఎయిర్టెల్ కు చెందిన భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఈ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రారంభించింది. ఈ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ లో ల్యాప్ టాప్, మెస్ ఫీ వంటి ఇతర ప్రయోజనాలున్నాయి.ధనిక రైతులపై పన్ను భారం వేస్తారా? భారతీ ఎంటర్ ప్రైజెస్ ఛారిటీ విభాగమైన భారతీ ఎయిర్టెల్ ఫౌండేషన్




తన 25 సంవత్సరాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'భారతీ ఎయిర్టెల్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. ఈ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్ షిప్ విభిన్న సామాజిక-ఆర్థిక నేపథ్యాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఆర్థిక మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుందని ఫౌండేషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఇందులో ముఖ్యంగా విద్యార్థినులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది.స్కాలర్ షిప్ పొందడానికి అర్హతలుటెక్నాలజీ ఆధారిత ఇంజినీరింగ్ కోర్సులు చదువుతున్న అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, టాప్ 50 ఎన్ఐఆర్ఎఫ్ కాలేజీల్లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులు. అలాగే, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8.5 లక్షలు మించనివారికి మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హత ఉంటుంది. ఈ స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యేంత వరకు కళాశాల ఫీజులో 100 శాతం పొందుతారు. అలాగే, వారికి ల్యాప్ టాప్, హాస్టల్, మెస్ ఫీజులు కూడా అందజేస్తారు.

# బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్య గురించి మాట్లాడుతారా? పరిష్కారం చూపిస్తారా?

కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధమైంది. అయితే ఈసారి నిరుద్యోగుల గురించి ఏమైనా ప్రకటనలు చేస్తారా? అనే ఆసక్తి అందరికీ ఉంది.బడ్జెట్ 2024ఇటీవల లేఆఫ్స్ గురించి చర్చ ఎక్కువైంది. ఆ కంపెనీలో లేఆఫ్... ఈ కంపెనీలో ఒక్కరోజే 200 మంది ఉద్యోగులను తొలగించారు... ఇలా 2024 ప్రారంభం నుంచి వార్తలు చూస్తూనే ఉన్నాం. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా ఉద్యోగాల కల్పనకు దారితీసే చర్యలు ఏమైనా ఉంటాయా? అనేది ఆసక్తిగా ఉంది.కొన్ని నెలల క్రితం మాట్లాడిన ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ అరవింద్ పనగారియా నిరుద్యోగం అంత పెద్ద సమస్య కాదు అని అన్నారు. మూలధనం ఒకే చోట కేంద్రీకృతమై కార్మికవర్గానికి అందుబాటులోకి రావాలి. సంబంధిత శాఖలో పంపిణీ చేయాల్సి ఉందన్నారు.నేషనల్ శాంపిల్ సర్వే కూడా నిరుద్యోగంపై తన నివేదికను సమర్పించింది. నిరుద్యోగిత రేటులో స్వల్ప తగ్గుదల ఉందని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం అధికంగా ఉండడం చర్చనీయాంశమైంది.




జనవరి-మార్చి 2024లో నిరుద్యోగ రేటు 6.7 శాతం. అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో శాతంగా ఉంది. 6.8గా ఉంది.'ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి పెట్టుబడితో కూడిన అభివృద్ధి ప్రణాళికపై దృష్టి సారించింది. ఫలితంగా దేశంలో మౌళిక సదుపాయాల నాణ్యత పెరిగింది. 2023-24 బడ్జెట్లో మూలధన వ్యయం రూ. 10లక్షల కోట్లు కాగా ఇది 2019-20 బడ్జెట్ మూలధన వ్యయానికి మూడు రెట్లు ఎక్కువ. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం 2024-25 మధ్యంతర బడ్జెట్ లో మౌళిక సదుపాయాల కోసం రూ. 11.1 లక్ష కోట్లు కేటాయించింది. గతేడాది బడ్జెట్ తో పోల్చితే ఇది 11 శాతం ఎక్కువ.

మౌళిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపునకు దృష్టి సారించడం వల్ల ఆర్థిక అభివృద్ధి, ఉద్యోగ కల్పనపై దీని ప్రభావం ఎక్కువగా కనబడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గృహ-రహదారుల నిర్మాణం, రైల్ కారిడార్లపై పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిస్తే బాగుంటుంది. దీర్ఘకాలికంగా ఆదాయం రాబట్టడంలో, దేశంలో గృహ నిర్మాణ సామాగ్రికి డిమాండ్ పెంచడంలో, పరిశ్రమల్లో నూతన ఆవిష్కరణలకు ఇది దోహదపడుతుంది. ఉద్యోగ కల్పనలో కూడా ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది.' అని హెచ్ఐఎల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అక్షత్ సేత్ అన్నారు.మోదీ 3.0 ప్రభుత్వ తొలి పూర్తిస్థాయి బడ్జెట్ జూలై 23న సమీపిస్తున్న వేళ, ఉద్యోగాల కల్పన అంశం తీవ్ర చర్చకు దారితీసింది. దేశంలో నిరుద్యోగ సమస్యను ఎంతవరకూ పరిష్కరిస్తారో చూడాలి. విద్య విధానాలు, ప్రజలను మెరుగైన నైపుణ్యం కలిగిన వారిగా చేయడంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యవసాయం వంటి రంగాలలో ఉపాధి కల్పనపై దృష్టిపెట్టాలని అంటున్నారు.నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఈ బడ్జెట్‌లో పరిష్కార చర్యలు చేపట్టాలి.

# రెండు రోజులు అడవిలోనే ఒంటరిగా ఏడాది వయసు చిన్నారి.. దగ్గరలోనే అన్న శవం



లూసియానాలో తప్పిపోయిన చిన్నారి కోసం గాలింపు చర్యలకు తెరపడింది. రెండు రోజులు అన్నం, నీరు లేకుండా ఏడాది వయసు చిన్నారి అడవిలో గడపడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే దగ్గరలోనే చిన్నారి సోదరుడి శవం కూడా దొరికింది.ప్రతీకాత్మక చిత్రం రెండు రోజులు తిండి, నీరు లేకుండా అమెరికాలోని లూసియానాలో ఏడాది వయసు చినారి ఒంటరిగానే అడవిలో గడిపాడు. దగ్గరలోనే అతడి అన్నం శవం కూడా దొరికింది. అతడిని మిరాకిల్ బేబిగా పోలీసులు చెబుతున్నారు. అసలు ఆ చిన్నారి అడవిలోకి ఎందుకు వెళ్లాడు? అతడి అన్న శవంగా ఎందుకు అయ్యాడు? వివరాలు తెలుసుకుందాం.. వింటన్ వెల్‌కమ్ సెంటర్ సమీపంలో చెరువులో ఓ బాలుడి మృతదేహం ఉన్నట్టుగా కల్కషియు పారిష్ షెరిష్ ఆఫీసుకు ఫోన్ కాల్ వచ్చింది. నాలుగేళ్ల బాలుడి మృతదేహం దొరికిన విషయాన్ని పోలీసులు ప్రకటించారు. దీంతో మీడియాలో కథనాలు వచ్చాయి.
మీడియాలో వచ్చిన కథనాలు చూసి.. బాలుడి అమ్మమ్మ షెరిఫ్ కార్యాలయానికి ఫోన్ చేశారు. చనిపోయిన బాలుడికి తమ్ముడు ఉన్నాడని కూడా చెప్పారు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే బాలుడి శవం దొరికిన రోజే చిన్నారుల తల్లి ఆలియా జాక్‌ను మిస్సిస్సిప్పీలో అరెస్టు చేశారు. తప్పిపోయిన పిల్లల గురించి ఫిర్యాదు చేయలేదన్న ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఏడాది వయసు చిన్నారి కోసం అధికారులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఫలితం లేదు. ఇదే సమయంలో టెక్సాస్-లూసియానా సరిహద్దుకు సమీపంలో ఇంటర్‌స్టేట్-10 రహదారిపై వెళ్తున్న ఒక ట్రక్కు డ్రైవర్ హైవే వెంబడి గుంతలో చిన్నారి కనిపించినట్టుగా పోలీసులకు సమచారం ఇచ్చాడు.దీంతో వెంటనే రంగంలోకి దిగిని పోలీసులు ఏడాది వయసు చిన్నారి ఆచూకీ కనుగొన్నారు. అనంతరం చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. అతడి శరీరం నిండా పురుగులు కుట్టిన గుర్తులు ఉన్నాయి. కానీ క్షేమంగా ఉన్నాడు. రెండు రోజులు ఆహారం, నీరు లేకుండానే అడవిలో తిరిగాడు. అయితే వాతావరణం వేడిగా లేకుండా చల్లగా ఉండటంతో బాబు ఇబ్బంది పడలేదు.ఈ కేసు అమెరికాలో సంచలనం సృష్టించింది. ఈ చిన్నారులు అడవిలో దొరకడానికి కొద్ది రోజుల ముందు తన అమ్మమ్మ కాన్స్‌వెల్లా దగ్గరే ఉన్నారు. కాన్స్‌వెల్లా కుమార్తె ఆలియా జాక్. ఆలియా ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ఓ రోజు ఇంటికి వచ్చి అమ్మమ్మ దగ్గర నుంచి పిల్లలిద్దరినీ తీసుకెళ్లింది. తర్వాత కుమార్తెకు కాన్స్‌వెల్లా ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయలేదు. పిల్లలు కారులో ఉన్న ఫోటోలను మాత్రమే పంపింది. ఆ తర్వాత పిల్లలు ఇద్దరు తప్పిపోయారు.ఈ ఘటనలో ఇప్పటికే ఆలియా జాక్ అరెస్ట్ అయింది. పిల్లలను తల్లే అడవిలో వదిలేసి వెళ్లిపోయిందా? వేరే ఘటన ఏదైనా జరిగిందా తెలియాల్సి ఉంది. బాలుడి మరణానికి కారణాలు తెలియరాలేదని, పోస్టుమార్టం తర్వాత వివరాలు వెల్లడవుతాయని అధికారులు చెబుతున్నారు. మిరాకిల్ బేబి మాత్రం ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# స్నేహితుడి తల్లిపై అత్యాచారం..

## కొడుకును చంపేస్తానని బెదిరింపులు



స్నేహితుడి తల్లిని బెదిరించి ఓ నీచుడు అత్యాచారాని పాల్పడ్డాడు. కుమారుడితోనే ఇంటికి వచ్చి ఈ దారుణం చేశాడు.స్నేహితుడి తల్లిపై అత్యాచారంస్నేహితుడి తల్లిపై కన్నేసిన ఓ ఓ యువకుడు ఆమెను బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. కుమారుడితో కలిసి ఇంటికి వచ్చి.. స్నేహితుడే తల్లిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 43 ఏళ్ల మహిళపై ఆమె కుమారుడి స్నేహితుడు అత్యాచారం చేశాడు. భోపాల్‌లోని అవధాపురిలో ఓ యువకుడు తన స్నేహితుడి తల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అత్యాచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా.. ఆమెను చంపేస్తానని బెదిరించాడు. తనను బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారం చేశాడని బాధితురాలు ఆరోపించారు.అత్యాచారం గురించి ఎవరికైనా చెబితే నీ కొడుకును చంపేస్తానని బెదిరించాడు. ఆమె ప్రతిఘటిస్తుంటే.. పదే పదే బెదిరింపులకు పాల్పడ్డాడు. మహిళపై అత్యాచారం చేసి నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. మరుసటి రోజు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై కేసు నమోదు చేసింది.అత్యాచారయత్నాన్ని ప్రతిఘటిస్తే కొడుకును చంపేస్తానని బెదిరించాడని, ఆపై అత్యాచారం చేశాడని బాధితురాలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. భోపాల్‌లోని అవధాపురి ప్రాంతంలో జూలై 12న అత్యాచార ఘటన జరిగింది.అయితే నిందితుడు అత్యాచారానికి గురైన మహిళ ఒకే ప్రాంతంలో నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి తన కుమారుడు, నిందితుడు బయటకు వెళ్లి ఇంటికి వచ్చారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఇద్దరూ కలిసి మద్యం తాగారు. అర్ధరాత్రి నిందితుడు తన స్నేహితుడితో కలిసి ఇంటికి వచ్చి తలుపు తట్టాడు. ఆమె కుమారుడు మద్యం తాగి ఉన్నాడు. ఆ తర్వాత బాధితురాలిపై కొడుకు స్నేహితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. నిందితుడు ఇంకా పరారీలో ఉన్నాడు.

# ఇంకెన్నిరోజులు రెస్ట్ తీసుకుంటరు? లంకతో సిరీస్ ఆడాల్సిందే అంటూ ఆ ముగ్గురికి కొత్త కోచ్ హుకుం?




త్వరలో శ్రీలంక పర్యటనకు వెళ్లనున్న భారత జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాలకు బీసీసీఐ విశ్రాంతినివ్వగా వాళ్లు ప్రస్తుతం వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన భారత జట్టుకు వాంఖడేలో సత్కారం అనంతరంఅదే రాత్రి కోహ్లీ ఇంగ్లండ్‌కు వెళ్లగా రోహిత్ శర్మ ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడు. అయితే ఇటీవలే భారత్‌కు కొత్త కోచ్‌గా నియమితుడైన గౌతమ్ గంభీర్ మాత్రం శ్రీలంకతో సిరీస్‌లో ఈ ముగ్గురూ ఆడాల్సిందేనంటూ చీఫ్ సెలక్టర్‌తో పాటు బీసీసీఐని కోరినట్టు తెలుస్తోంది. ప్రపంచకప్ ముగిసి 20 రోజులు కావస్తున్నా ఇంకా విశ్రాంతి ఎందుకని గంభీర్ భావిస్తున్నట్టు బోర్డు వర్గాలు చెబుతున్నాయి.టీ20ల నుంచి రోహిత్, కోహ్లీ తప్పుకున్నా బుమ్రా మాత్రం ఇంకా కొనసాగుతున్నాడు. లంకతో పొట్టి ఫార్మాట్‌తో పాటు మూడు వన్డేలూ జరుగనున్న నేపథ్యంలో ఈ త్రయం జట్టులో ఉండాలని గంభీర్ భావిస్తున్నాడట. చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ 6 వన్డేలు మాత్రమే ఆడనుండగా అందులో లంకతో ఆడేవి మూడు. దీంతో సీనియర్లు ఈ అవకాశాన్ని వృథా చేసుకోవొద్దని గంభీర్ అభిప్రాయంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని గంభీర్..
బీసీసీఐతో పాటు కోహ్లీ, రోహిత్, బుమ్రాకు చెప్పినట్టు సమాచారం. అయితే దీనిపై స్టార్ క్రికెటర్లు ఏ మేరకు స్పందిస్తారనేది ఆసక్తికరం.ఇదిలాఉండగా త్వరలో మొదలుకాబోయే దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో భారత టెస్టు స్పెషలిస్టులు ఆడాలని ఆటగాళ్లను బీసీసీఐ కోరనున్నట్టు తెలుస్తోంది. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ ఆడనున్న భారత్‌కు ఇది మంచి ప్రాక్టీస్‌గా ఉండనుంది.

# 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'లో స్పెయిన్ హవా.. ఏ దేశం నుంచి ఎందరంటే..?

సాకర్ ప్రేమికులను రంజింపజేసిన యూరో చాంపియన్‌షిప్ ముగియడంతో 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను నిర్వాహకులు ప్రకటించారు. మెగా టోర్నీలో ఆద్యంతం అబ్బురపరిచిన 11 మందితో కూడిన జాబితాను వెల్లడించారు. ట్రోఫీ గెలుపొందిన స్పెయిన్ నుంచి ఏకంగా ఆరుగురికి ఈ జట్టులో చోటు దక్కడం విశేషం.యూరో కప్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యువకెరటం లమినె యమల్ సైతం ఈ జట్టులో చోటు దక్కించుకన్నాడు. ఫ్రాన్స్ నుంచి ఇద్దరు, రన్నరప్‌గా నిలిచిన ఇంగ్లండ్, జర్మనీ, స్విట్జర్‌లాండ్‌ల నుంచి ఒక్కొక్కరిని నిర్వాహకులు ఎంపిక చేశారు. ఫుట్‌బాల్ స్టార్లు అయిన కిలియన్ ఎంబాపే, జుడె బెల్లింగమ్‌ల పేర్లు లేకపోవడం గమనార్హం.యూరో టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ : మిక్ మైగ్నన్ (ఫ్రాన్స్), మార్క్ కుకురెల్లా(స్పెయిన్), విల్లియం సలిబా(ఫ్రాన్స్), మాన్యుయెల్ అకంజీ(స్విట్జర్‌లాండ్), కైల్ వాల్కెర్(ఇంగ్లండ్), డాని ఒల్మో(స్పెయిన్), రోడ్రి(స్పెయిన్), నికో విలియమ్స్(స్పెయిన్), జమల్ ముసియల(జర్మనీ), లమినె యమల్ (స్పెయిన్).యూరో చాంపియన్‌షిప్‌లో అజేయంగా



ఫైనల్ చేరిన స్పెయిన్ టైటిల్ పోరులోనూ రఫ్ఫాడించింది. జూలై 14వ తేదీన ఇంగ్లండ్‌ను 2-1తో స్పెయిన్ మట్టికరిపించింది. వరుసగా రెండోసారి ఫైనల్ చేరిన ఇంగ్లీష్ జట్టుకు గుండెకోత మిగిలిస్తూ ట్రోఫీని తన్నుకుపోయింది. టోర్నీలో అద్భుతంగా రాణించిన 17 ఏండ్ల కుర్రాడు యమల్ 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డు అందుకున్నాడు.

# శ్రీలంకకు అమ్మాయిల జట్టు.. ఆసియా కప్ ఎప్పుడంటే..?

స్వదేశంలో దక్షిణాఫ్రికాను హడలెత్తించిన భారత మహిళల జట్టు శ్రీలంక బయల్దేరింది. త్వరలో జరుగబోయే ఆసియా కప్ కోసం మంగళవారం హర్మన్‌ప్రీత్ కౌర్‌సేన లంక విమానం ఎక్కేసింది. తమ పర్యటనకు సంబంధించిన ఫొటోలను క్రికెటర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జూలై 19వ తేదీన జరగనున్న ఆసియా కప్‌లో తొమ్మిదో ఎడిషన్‌లో టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.ఆసియా కప్ కోసం పదిహేను మందితో కూడిన బృందాన్ని భారత సెలెక్టర్లు ఎంపిక చేశారు. వీళ్లతో పాటు మరో నలుగురిని ట్రావెల్ రిజర్వ్‌గా తీసుకున్నారు. అయితే. ఈ మెగా టోర్నీపై ఆశలు పెట్టుకున్న షబ్నం షకీల్, అమన్‌జోత్ కౌర్‌లను సెలెక్టర్లు



పక్కన పెట్టేశారు. జూలై 19వ తేదీన టోర్నీ ఆరంభం కానుండగా.. అదే రోజు సాయంత్రం భారత జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తలపడనుంది.భారత బృందం : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఉమా ఛెత్రీ(వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతీ రెడ్డి, రేణుకా సింగ్, దయలాన్ హేమలత, అశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, సంజన సంజీవన్.జూలై 28న ఫైనల్..ఆసియా కప్‌లో పురుషుల జట్టు మాదిరిగానే టీమిండియా మహిళల టీమ్‌కు కూడా ఘనమైన రికార్డు ఉంది. ఇప్పటివరకూ భారత్ ఏకంగా 7 సార్లు చాంపియన్‌గా నిలిచింది. తొమ్మిదో సీజన్ ఆసియా కప్‌లో 8 జట్లు ఆడుతున్నాయి.
గ్రూప్ 'ఏ'లో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన పాకిస్థాన్, యూ ఏఈ, నేపాల్ జట్లతో లీగ్ దశ మ్యాచ్‌లు ఆడను ంది. ఆతిథ్య శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియాలు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లోని టాప్ -2 జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.

# రాకెట్ అందుకున్న టెన్నిస్ లెజెండ్.. వేట మొదలెట్టేశాడుగా..!



టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ మళ్లీ రాకెట్ అందుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ మధ్యలోనే వైదొలిగిన రఫా.. గాయం నుంచి కోలుకొని కొత్త ఉత్సాహంతో కోర్టులోకి దిగాడు. ప్యారిస్ ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా నాదల్ టోర్నీలో స్వీడిష్ ఓపెన్ ఆడుతున్నాడు. నార్వేకు చెందిన కాస్పర్ రూడ్ జత కట్టిన స్పెయిన్ బుల్ విజయంతో ట్రోఫీ వేట మొదలెట్టాడు.
మాజీ వరల్డ్ నంబర్ 1 నాదల్ మట్టి కోర్టులో తనకు ఎదురు లేదని మరోసారి చాటాడు. సోమవారం జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో నాదల్ ఓడీ రెండో సీడ్ గిడో ఆంద్రియోజి, మిగెల్ రెయెస్ వరెలాపై సూపర్ విక్టరీ కొట్టింది. ఏకపక్షంగా సాగిన పోరులో 6-1, 6-4తో గెలుపొంది రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లింది. ఇక మ్యాచ్ అనంతరం నాదల్ మాట్లాడుతూ మట్టి కోర్టులో మళ్లీ ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నాడు.20 ఏళ్ల తర్వాత..'వ్యక్తిగతంగా నేను చాలా సంతోషంగా ఉన్నా. ఇది నిజంగా మంచి మ్యాచ్. మేమిద్దరం తొలిసారి కలిసి ఆడుతున్నాం. అయినా గొప్ప ప్రదర్శన చేశాం. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఇక్కడ మళ్లీ ఆడుతున్నందుకు హ్యాపీగా ఉన్నా. 2003, 2004, 2005లో ఇక్కడ మధుర జ్ఞాపకాలు పోగు చేసుకున్నా. అందకని ఈ వారం ఇక్కడ చాలా ఎంజాయ్ చేస్తున్నా' అని నాదల్ తెలిపాడు. పురుషుల సింగిల్స్‌లో 22 గ్రాండ్‌స్లామ్స్ కొల్లగొట్టిన ఈ స్పెయిన్ లెజెండ్ ప్యారిస్ ఒలింపిక్స్‌లో పతకంపై గురి పెట్టాడు. విశ్వ క్రీడల్లో అతడు వింబుల్డన్ విజేత కార్లోస్ అల్కరాజ్ జతగా డబుల్స్ ఆడనున్నాడు.

# నా చిన్నప్పటి కల నిజమైంది.. కొత్త క్లబ్ పరిచయ వేడుకలో ఎంబాపే




ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాలర్ కిలియన్ ఎంబాపే తన కలను నిజం చేసుకున్నాడు. ఎన్నో రోజుల నిరీక్షణకు తెరదించుతూ రియల్ మాడ్రిడ్ క్లబ్ జెర్సీ వేసుకున్నాడు. మంగళవారం రియల్ మాడ్రిడ్ యాజమాన్యం ఓప్రత్యేక కార్యక్రమం ద్వారా ఎంబాపేను తమ అభిమానులకు పరిచయం చేసింది. ఈ సందర్భంగా తన మొదటి ప్రసంగంలో ఫ్యాన్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ యువ తరంగం ఎమోషనల్ అయ్యాడు.'చిన్నప్పటి నుంచి రియల్ మాడ్రిడ్‌కు ఆడాలనేది నా డ్రీమ్. ఎట్టకేలకు అది నిజమైనందుకు చాలా సంతోషంగా ఉంది. మీ అందరి సమక్షంలో ఇక్కడ ఉన్నందుకు ఎంతో థ్రిల్ అవుతున్నా. మా అమ్మ కంట చూడండి ఆనందబాష్పాలు. ఇది నాకు ఎంతో అద్భుతమైన రోజు. ఇదంతా సాధ్యమయ్యేలా చేసిన రియల్ మాడ్రిడ్ యజమాని ఫ్లొరెంటినో పెరెజ్ ధన్యవాదాలు' అని ఎంబాపే అన్నాడు. ఎంబాపే కొత్త ప్రయాణాన్ని మొదలెట్టడంతో అతడి తల్లిదండ్రులు విల్‌ఫ్రైడ్ ఎంబాపే, ఫైజా లమరిల కండ్లు చెమ్మగిల్లాయి. తల్లిద్ర ండుల (విల్‌ఫ్రైడ్ ఎంబాపే, ఫైజా లమరి)తో ఎంబాపే ఈ సందర్భంగా మాడ్రిక్ క్లబ్ ఎంబాపే చిన్నప్పటి ఫొటోను షేర్ చేసింది. అందులో ఫ్రాన్స్ లెజెండ్ జినెదిన్ జిదనెతో అరిచారు.

# డార్లింగ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

## సినిమా విజయం సాధించాలన్న నాని




ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిథిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'డార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్ లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పుకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్ లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్ గా ఈ ఈవెంట్ కి వచ్చాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పుడు చిరంజీవి గారిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ. డార్లింగ్ తో తెలుగు సినిమా అశ్విన్ ని అడాప్ట్ చేసుకుంటుంది. నభా తీసుకొచ్చిన స్పిరిట్ ట్యాలెంట్ రాఘవ క్యారెక్టర్ ని మోటివేట్ చేసింది. తను రెండేళ్ళ తర్వాత ఒక ఫ్లేమ్ లా తిరిగొచ్చారు. ఇక నుంచి తిరుగుండదు. ప్రేక్షకుడు ఇచ్చిన టైమ్ కి వాల్యూ యాడ్ చేయాలని అనుకుంటా. ఒక మంచి సినిమా మీకు మళ్ళీ తిరిగివ్వాలి. మీరు మాకిస్తున్న ప్రేమని రెండితలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ 'కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరో నాని గారు. . మా ప్రొడ్యూసర్స్ నిరంజన్ గారు, చైతన్య గారు కంటెంట్ ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. డార్లింగ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. దర్శి సపోర్ట్ మర్చిపోలేను. కంటెంట్ ని చాలా స్టాం÷-రగ్ గా నమ్మారు. డార్లింగ్ లో కొత్త నభాని చూస్తారు' అన్నారు. నభా నటేష్ మాట్లాడుతూ 'డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జూలై 19న డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. యాక్టర్ అభినవ్ గోమఠం మాట్లాడుతూ..డార్లింగ్ టీజర్ ట్రైలర్ ప్రామెసింగ్ గా వున్నాయి. వివేక్ సాగర్ సూపర్ మ్యూజిక్ ఇచ్చారు. అశ్విన్ ఆల్ ది బెస్ట్. తను చాలా కమర్షియల్ గా సినిమా చేశాడు. దర్శి హార్డ్ వర్క్ రిజల్ట్ దొరుకుతుంది. నభా క్యారెక్టర్ చాలా బావుంది. చాలా మంచి టీం. హనుమాన్ సక్సెస్ ని డార్లింగ్ కంటిన్యూ చేస్తుంది' అన్నారు.

# పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ ఎవరితోనో?



పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒకవైపు అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తూనే, మరోవైపు ఆ తర్వాత సినిమా కోసం కథా చర్చలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప 2' తర్వాత అందుకు దీటైన కథల్నే ఎంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. ఇటీవలే మరో దర్శకుడు కలిసి అల్లు అర్జున్‌కి కథ వినిపించినట్టు తెలుస్తోంది. ఆయనే 'జైలర్' ఫేమ్... నెల్సన్. మరి ఈ కలయికలో సినిమా ఉంటుందా? అది 'పుష్ప 2' తర్వాతే ఉండొచ్చా? అనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేసినట్టు సమాచారం.

## 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో..

నరేష్, అమృత అయ్యర్ జంటగా నటించిన 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో...'




అనే పాట చరణాలు విడుదల చేశారు. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి రాజేష్ దందా, బాలాజీ గుప్తలు నిర్మాతలు. నరేష్ కెరీర్ లో ఈ 'బచ్చలమల్లి' సినిమా ఒక మంచి సినిమా అవుతుందని ఆ చిత్ర నిర్వాహకులు అనుకుంటున్నారు. ఈమధ్యనే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, ఈ సినిమాలో నరేష్ పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో వున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, ఈ పాటని శ్రీమణి రచించగా, గౌర హరి, సింధూరి విశాల్ పాడారు

# రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు




హైదరాబాద్: హీరో రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావలసిందిగా తాఖీదులి చ్చారు. ఈనెల 18 లోపు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ఎస్ 45 కింద రాజ్ తరుణ్‌కు నోటీసులు జారీ చేశారు. హీరో రాజ్‌తరుణ్, తాను పదకొండేండ్లుగా ప్రేమించు కుంటున్నామని, అనేకసార్లు శారీరకంగా కలిశామని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వదిలించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఓ హీరోయిన్‌తో ప్రేమాయణం నడుపుతూ, తనను మోసం చేయాలని చూస్తున్నాడని వాపోయింది. రాజ్‌తరుణ్‌ను వదిలేయాలని లేకపోతే తనను చంపేస్తానంటూ, అతడి సోదరుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతు న్నాడని వెల్లడించింది. గతంలో డ్రగ్స్ కేసులో తనను ఇరికించారని, రాజ్‌తరుణ్ కోసం తాను 45 రోజులపాటు జైలులో ఉన్నానని తెలిపింది. రాజ్‌తరుణ్ విచ్చలవిడిగా డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మాయిలతో పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తు న్నారంటూ 4 పేజీల ఫిర్యాదును నార్సింగి పోలీసులకు అందజేసింది.దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఏ 1 గా రాజ్ తరుణ్, ఏ2 గా మాల్వి మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రాన్ని చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఐపీసీ 420, 493, 506 సెక్షన్ల కింద ముగ్గురిపైనా కేసు నమోదు అయ్యింది. ఈ నెల 13న లావణ్య ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.

# ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం క టీజర్



కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం మూడు గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్ గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.

# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

## మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార



ఈ ఏడాది ప్రారంభంలో 'భమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. మమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.

# లావుగా ఉంటే ..పెళ్లి చేసుకోకూడదా ?

## నటి రోహిణి ఒకింత ఆగ్రహం



తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు. బర్త్‌డే బాయ్' ప్రమోషన్స్‌లో భాగంగా రేవ్ పార్టీ థీమ్‌తో ఒక ప్రాంక్ వీడియో చేశా. సోషల్‌మీడియాలో అది బాగా వైరల్‌గా మారింది. ఇది కేవలం ప్రమోషన్ మాత్రమేనని, నిజమైన రేవ్ పార్టీ కాదని చాలామందికి అర్థమైంది. ఆ వీడియోపై ఇటీవల ఒక సీనియర్ జర్నలిస్ట్ ఇచ్చిన ఇంటర్వ్యూ చూశా. ఏదైనా సంఘటన గురించి మాట్లాడేటప్పుడు అది నిజమా? కాదా? అనేది తెలుసుకొని మాట్లాడాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేయకూడదు. నేను మందు తాగను. సినిమాల్లో భాగంగా కొన్ని సీన్స్‌లో అలా కనిపించినంత మాత్రాన బయట అలా చేస్తామా? వ్యక్తిగతంగాను కామెంట్స్ చేశారు. సర్జరీ కారణంగా నేను లావయ్యానని.. పెళ్లి చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. లావుగా ఉంటే పెళ్లి చేసుకోకూడదా? జర్నలిస్టులంటే నిజానిజాలను తెలుసుకొని ప్రజలకు సరైన సమాచారాన్ని అందించేవారు. ఏమీ తెలుసుకోకుండా వచ్చి ఇలా ఇంటర్వ్యూల్లో కూర్చొనేవాళ్లు కాదు. మీరెలా సీనియర్ జర్నలిస్ట్ అయ్యారో అర్థంకావడం లేదు. మీకు ఏమీ వర్క్ లేకపోతే ఇంట్లో విశ్రాంతి తీసుకోండి. ఏమీ తెలుసుకోకుండా ఇలా ఊరికే మాట్లాడకండి. మీరు పెద్దవారు కాబట్టి ఇంత మర్యాదగా మాట్లాడుతున్నా. మీ స్థానంలో వేరే ఎవరైనా ఉండుంటే నా సమాధానం మరోలా ఉండేది' అంటూ ఆమె సీరియస్ అయ్యారు

# సుదీప్ మ్యాక్స్ టీజర్ విడుదల

కన్నడ నటుడు కిచ్చా సుదీప్ నటించిన 'మ్యాక్స్' సినిమా నుండి టీజర్ విడుదలైంది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. సుదీప్ రెండు కత్తులను పట్టుకొని తనపైకి వచ్చిన వాళ్ళని నరకడానికి వెళుతూ ఉండటాన్ని ఎలివేట్ చేస్తూ చూపించారు. తెలుగు నటుడు సునీల్, వరలక్ష్మి శరత్ కుమార్ లు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్టుగా ఈ టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇదొక యాక్షన్ నేపథ్యంలో వచ్చే సినిమాగా అర్థం అవుతోంది.

